ప్రజాశక్తి

బుధవారం 11 అక్టోబర్ 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

జిజిహెచ్ కిటకిట

- పెరిగిన రోగుల రద్దీ
- ప్రయాసగా ఓపీ టోకెన్ల స్వీకరణ
- ఆన్‌లైన్‌లో వివరాల నమోదుతో పెరిగిన కష్టాలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిందన్నట్టుగా తయారైంది గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో రోగుల పరిస్థితి. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ పథకాల సమీక్షలో భాగంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రుల్లో ఓపీ విభాగాల్లో రోగుల వివరాలను ఆన్‌లైన్ చేయగా ఈ ప్రక్రియ ఒక ప్రహసనంగా మారింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న రోగులు జిజిహెచ్‌లో పేరు నమోదు చేసుకోవడంలోనే తీవ్ర జాప్యం జరుగుతోంది. గతంలో అరగంట నుంచి గంట లోపు ఓపీ చీటి లభించేది. ఇప్పుడు కనీసం రెండు గంటలు పడుతోంది. దీంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు బాగా ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్‌టిఆర్, బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి ఎక్కువ మంది రోగులు వస్తున్నారు. వివరాలు నమోదు పేరుతో తీవ్ర జాప్యం చేస్తున్నారని రోగులు వాపోతున్నారు. మంగళవారం ఆస్పత్రికి ఒకేసారి వేలాది మంది తరలిరావడంతో అధికారులు ఒక్కసారిగా ఉక్కిరి బిక్కిరయ్యారు. మధ్యాహ్నం 12 గంటల దాటినా క్యూ లైన్లలో రోగుల రద్దీ కన్పించింది. ప్రస్తుతం ఓపీ వేళలను ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 ▶ 2లో

ఓపీల వద్ద ప్రత్యేక చర్యలు : సూపరింటెండెంట్

కొత్తగా ఏర్పాటు చేసిన ఓపీ కౌంటర్ల వద్ద రద్దీని తగ్గించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఓపీ కేంద్రం వద్ద రోగులు వారి సహాయకులు దాదాపు మూడు వేల నుంచి 3500 మంది రావడంతో ఒక్కసారిగా రద్దీ పెరిగింది. ఓపీ కేంద్రంలో ఉన్న ఎనిమిది కంప్యూటర్లు కాకుండా మరో రెండు కంప్యూటర్లను అందుబాటులోకి తెచ్చాం. పాత ఓపీలో కేవలం ఆరు కంప్యూటర్లు మాత్రమే ఉండేవి. వికలాంగుల, వృద్ధులు, పదేపదే ఆస్పత్రికి వచ్చేవారికి (రిపీట్) వేర్వేరుగా కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. సర్వర్ సమస్యలు పరిష్కరిస్తాం. మొత్తం 11 కౌంటర్లు పెడుతున్నాం. ఉదయం 8 గంటలకే కౌంటర్లు ప్రారంభం అవుతాయి. ఆధార్ కార్డు, ఫోన్‌లు అందుబాటులో లేనివారికి కూడా ప్రత్యేక కౌంటర్ ఉంది.

లైంగిక దాడి కేసులో పదేళ్ల జైలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అత్యాచారం కేసులో ముద్దాయికి గుంటూరు ఫోక్సో కోర్టు పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ మంగళవారం తీర్పునిచ్చింది. వివరాల ప్రకారం.. పిడుగురాళ్ల పట్టణంలోని పిల్లలగడ్డ కాలనీకి చెందిన 16 ఏళ్ల బాలికను అదే ప్రాంతానికి చెందిన షేక్ నాగూర్‌వలి ప్రేమ, పెళ్లి అంటూ నమ్మించి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అయితే పెళ్లికి నిరాకరించడంతో బాధితురాలు తన తల్లిదండ్రుల సాయంతో ఈ ఏడాది జులైలో పిడుగురాళ్ల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి పిడుగురాళ్ల పట్టణ సిఐగా పనిచేస్తున్న ఎం.హనుమంత రావు కేసు నమోదు చేశారు. కోర్టు విచారణ క్రమంలో నేర రుజువు కావడంతో నాగుర్‌వలికి జైలుశిక్షతోపాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ గుంటూరు పోక్సో కోర్టు జడ్జి కె.ఎస్ రామకృష్ణారావు సోమవారం తీర్పునిచ్చారు. బాధిత బాలిక తరపున కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యామల వాదించారు. కేసు దర్యాప్తు, ఆధారాల సేకరణలో ప్రతిభ చూపిన పోలీసులను పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అభినందించారు.

ఆశ వర్కర్ మృతి కారకులపై చర్యలు తీసుకోవాలి

తాడేపల్లిలో ఆశాల ధర్నా, జిల్లా కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి

వివిధ రకాల యాప్‌లతో పని ఒత్తిడి పెంచి ఆశ వర్కర్ కృపమ్మ మృతికి కారణమైన మెడికల్ అధికారి మానసమంజరి, హెచ్‌యు రమాదేవిపై చర్యలు తీసుకోవాలని ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి డిమాండ్ చేశారు. చర్యలు తీసుకుంటేనే ఆశ వర్కర్ల మనోధైర్యం పెరిగి పని ▶ 2లో

ధర్నా చేస్తున్న ఆశా కార్యకర్తలు, నాయకులు

15 రోజుల్లో ఇవ్వకుంటే బ్యాంకును ముట్టడిస్తాం

బంగారం మాయం కేసులో అధికారులకు బాధితుల హెచ్చరిక

ప్రజాశక్తి - క్రోసూరు

బ్యాంకు అధికారులతో మాట్లాడుతున్న బాధితులు

మాయమైన తమ బంగారాన్ని తిరిగిస్తామంటూ అధికారులు హామీనిచ్చి 50 రోజులవుతున్నా ఇప్పటికీ ఇవ్వలేదని ఖాతాదారులు ఆందోళన వెలిబుచ్చారు. 15 రోజుల్లోగా న్యాయం చేయకుంటే బ్యాంకును ముట్టడిస్తామన్నారు. మండలంలోని దొడ్లేరులో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో రైతులు, ఖాతాదార్లు తనఖా పెట్టిన బంగారు ఆభరణాలను అప్రైజర్ రెండునెలల కిందట కాజేసిన విషయం తెలిసిందే. దీనిపై బాధితుల ఆందోళన నేపథ్యంలో అధికారులు విచారణ చేపట్టారు. 450 మంది ఖాతాదార్ల బంగారం మాయమైనట్లు నిర్ధారించి న్యాయం చేస్తామని హామీనిచ్చారు. హామీనిచ్చి 40 రోజులు దాటుతుండడం, రుణాల రెన్యువల్ తదితర అంశాలపై బాధిత ఖాతాదార్లతో గ్రామంలోని లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమను రుణాలు రెన్యువల్ చేసుకోవాలని మెసేజ్ వచ్చిందని, బ్యాంకుకు వెళ్తే ఉన్న బంగారానికే రెన్యువల్ చేస్తామంటున్నారని, చేయించుకోకుంటే అధిక వడ్డీ పడుతుందని చెబుతున్నారని అన్నారు. కనిపించకుండా పోయిన బంగారం గురించి తర్వాత ▶ 2లో

ఇళ్లేసుకున్న వారికి పట్టాలివ్వాలి

- సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు
- పాదయాత్ర బృందానికి అధికంగా ఇవే వినతులు
- తాగునీరు, డ్రెయినేజీ సమస్యలపైనా ప్రజల అర్జీలు
- వేతనాలు చాలక అవస్థ పడుతున్నామని చేనేత కార్మికుల ఆవేదన

ప్రజాశక్తి - మంగళగిరి

పాదయాత్ర బృందానికి సమస్యలు చెబుతున్న చేనేత కార్మికుడు

రత్నాల చెరువులోని వివిధ ప్రాంతాల్లో ఇళ్లేసుకుని నివాసం ఉంటున్న వారికి పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. మంగళగిరి నియోజకవర్గంలో ఆ పార్టీ చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర మంగళవారం పట్టణంలో పర్యటించింది. రత్నాల చెరువులోని సింహాద్రి శివారెడ్డి భవనం నుండి పాదయాత్ర ప్రారంభమైంది. పాత మంగళగిరి, దిగుడుబావి సెంటర్, ఎన్‌సిసి రోడ్డు పలు ప్రాంతాల్లో పాదయాత్రకు స్థానికులు స్వాగతం పలికి తమ సమస్యలపై వినతి పత్రాలిచ్చారు.

నాయీబ్రాహ్మణ్ భవనాన్ని నిర్మించాలని, నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్‌కు నిధులు కేటాయించడంతోపాటు అన్ని సొసైటీలకు రుణాలివ్వాలని విన్నవించారు. వృత్తిదారులకు ఏడాదికి రూ.10 వేల చొప్పున ఇస్తున్న సాయాన్ని బార్బర్ షాపులు యజమానులకే కాకుండా షాపుల్లో పనిచేసే వారికీ వర్తింపజేయాలన్నారు. 21వ వార్డు సూర్యనారాయణ నగర్ ఏర్పడి 40 ఏళ్లయినా ఇప్పటికీ ఇళ్ల పట్టాలు లేవని పలువురు పాదయాత్ర బృందానికి అర్జీలిచ్చారు. తమకు ఎస్సీ కుల ధ్రువపత్రం ఇవ్వడం లేదని మాస్టిన్ సామాజిక తరగతి వారు వాపోయారు. 21వ వార్డు కట్ట పక్కన ఉన్న పెద్ద కాల్వ పారుదల లేక మురుగు పేరుకుపోయిందని, వానొస్తే ఎస్టీ కాలనీ, ఇతర ప్రాంతాలు ముంపునకు గురువుతున్నాయని, డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని కోరారు. శ్రామిక నగర్‌లో ఇళ్లేసుకుని నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలన్నారు. 21వ వార్డు సూర్యనారాయణ నగర్‌లో ఎస్టీ యానాదుల కట్టపైన 50 ఏళ్లుగా నివాసం ▶ 2లో

10 రోజుల్లో 13.7 లక్షల ఓపీ సేవలు

- రాష్ట్ర వ్యాప్తంగా 10,057 వైద్య శిబిరాలు నిర్వహిస్తాం
- ఆరోగ్య పరిస్థితులపై నిత్య పర్యవేక్షణ
- వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని

2 లో

జిజిహెచ్ కిటకిట

(మొదటి పేజీ తరువాయి)

గంటలకు కొనసాగిస్తున్నారు.

నూతనంగా ప్రవేశపెట్టిన ఈ-ఆస్పత్రి విధానం అమలు తరువాత రోగులకు కష్టాలు పెరిగాయి. టోకెన్ల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతి రోగి ఆధార్, ఫోన్ నంబరు, ఇతర వివరాలన్నీ నమోదు చేయాలని ఆదేశించడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆస్పత్రి అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. అయితే అందుకు తగినన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయా? లేదా? అని పరిశీలించలేదు. తొలుత ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకున్న వారికి మాత్రమే ఆస్పత్రి కౌంటర్‌లో ఓపీ టోకెన్ తీసుకునేందుకు అవకాశం ఇచ్చారు. రోగి తన ఫోన్ నంబర్లతో రిజిస్టర్ చేసుకునే ప్రక్రియతో తీవ్రజాప్యం జరుగుతోంది. ఫోన్ నంబరుకు ఒటిపి వచ్చిన తరువాత రోగి వివరాలు నమోదు చేస్తున్నారు. సాంకేతిక కారణాలతో ఒటిపి రాకపోతే జాప్యం అనివార్యం అవుతోంది. అన్ని వివరాల నమోదైన తరువాతే టోకెన్ వస్తుంది. సర్వర్ పనిచేయకపోయినా, ఫోన్ పని చేయకపోయినా సమస్యలు ఏర్పడుతున్నాయి. చాలినన్ని కౌంటర్లు లేవు. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి బయట రోగుల వివరాల నమోదు పని ఇవ్వడం వల్ల ఈ ఏజెన్సీ వారు అనుభవం లేని సిబ్బందిని నియమిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కొంతమంది ఫోన్లు, ఆధార్ కార్డులు లేకుండా వస్తే మరింత ఇబ్బంది పడుతున్నారు. వారంలో నాలుగు రోజుల పాటు రోగుల రద్దీగా ఎక్కువగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

ఆశ వర్కర్ మృతి కారకులపై చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయడానికి వీలుంటుందన్నారు. ఈ మేరకు తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం సమీపంలో మంగళశారం ధర్నా చేపట్టారు. ధనలక్ష్మి మాట్లాడుతూ ఆశ వర్కర్లు, ఎఎన్ఎంలతో వారి నైపుణ్యానికి సంబంధించిన పనులు కాకుండా ఇతర పనులు చేయించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. కనీసం పండుగ రోజు, ఆదివారం కూడా సెలవులు ఇవ్వడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. సమయపాలన లేకుండా గొడ్డుచాకిరీ చేస్తున్నా అరకొత వేతనం రూ.10 వేలు మాత్రమే దక్కుతోందదరు. కృపమ్మ మృతితో ఆశాలు, ఎఎన్ఎంలు ప్రాణభయంతో ఉన్నారని, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ఆశాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాకు మద్దతుగా ఉపాధ్యాయులు, ఎఐటియుసి నాయకులు మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, తాడేపల్లి తహశీల్దార్ ఎం.నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వి.దుర్గారావు, నాయకులు ఎ.శౌరిబర్తులం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

15 రోజుల్లో ఇవ్వకుంటే బ్యాంకును ముట్టడిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చూద్దామంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు మాట్లాడుతూ రీజినల్ మేనేజర్ స్థాయి అధికారులు వచ్చి హామీ ఇచ్చి 50 రోజులు కావస్తున్న సమస్య పరిష్కారం కాకపోవటం ఏమిటని ప్రశ్నించారు. రికవరీ అయిన బంగారాన్ని ఖాతాదారులకు అప్పగించాలని, ఆ తర్వాతే రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు రెన్యువల్ తేదీని పొడిగించాలన్నారు. బ్రాంచ్ మేనేజర్ శివశంకర్ నాయక్ మాట్లాడుతూ అప్రైజర్ నాగార్జున మోసం తాలూకు సుమారు రెండున్నర కిలోల బంగారాన్ని పోలీసులు రికవరీ చేశారని తెలిపారు. అయితే ఇంకొంతమంది ఖాతలను పరిశీలించాల్సి ఉందన్నారు. దీంతో ఖాతాదార్లు మాట్లాడుతూ ఇంకెన్ని రోజులు పరిశీలిస్తారని ఆగ్రహానికి గురయ్యారు. 15 రోజుల్లో బంగారాన్ని అప్పగించకుంటే బ్యాంకును ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఎ.ఆంజనేయులు, టి.హనుమంతరావు, ఏపూరి వెంకటేశ్వర్లు, డి.నటరాజ్, సాంబిరెడ్డి, ఆంజనేయులు, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, టి.సామేలు, జి.హుస్సేన్‌బి, ఎం.గోవిందమ్మ, జి.జాన్, సునీత, ఝాన్సీ పాల్గొన్నారు.

ఇళ్లేసుకున్న వారికి పట్టాలివ్వాలి

కరెంటు బిల్లు పరిశీలిస్తున్న నాయకులు

అర్జీ తీసుకుంటున్న నాయకులు, డ్రైనేజీని పరిశీలిస్తున్న బృందం

(మొదటి పేజీ తరువాయి)

ఉంటున్నా మౌలిక వసతులు లేవని చెప్పారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. రోడ్డు విస్తరణ పేరుతో 150 కుటుంబాల ఇళ్లను తొలగించాలని అధికారులు హెచ్చరిస్తున్నారని వాపోయారు. తమకు ప్రత్యామ్నాయంగా ఉన్నచోటే ఇళ్లు, పట్టాలు ఇవ్వాలని కోరారు. ఎస్టీలకు శ్మశాన స్థలం కేటాయించాలన్నారు. పాత మంగళగిరి 23వ వార్డులో దళితులు శ్మశాన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ అన్ని అంశాలపై పాదయాత్ర బృందానికి ప్రజలు వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా బృందం చేనేత మగ్గాల షెడ్లను సందర్శించింది. చాలీసాలను వేతనాలతో జీవన పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని అక్కడివారు తెలిపారు. టిడ్కో గృహ సముదాయంలో డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేదని, తాగునీరు కూడా కొనుక్కుని తాగాల్సి రావడంతో అవస్థ పడుతున్నారని స్థానికులు వినతిపత్రం ఇచ్చారు. రాజీవ్ గృహకల్పలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, మురుగునీరు పారుదల లేదని చెప్పారు. దోమలు పెరిగి అనారోగ్యానికి గురవుతున్నామని అర్జీనిచ్చారు. ఇళ్ల పట్టాల కోసం పావురాలు కాలనీ ప్రజలు వినతి పత్రం ఇచ్చారు. పాదయాత్రలో భాగంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు.

రెండు ఫ్యాన్లు, రెండు లైట్లు - బిల్లు రూ.2657

తమకు కరెంటు బిల్లులు రూ.వేలల్లో వస్తున్నాయని 21వ వార్డు ప్రజలు పాదయాత్ర బృందం ఎదుట వాపోయారు. తమకు రెండు ఫ్యాన్లు, రెండు లైట్లే ఉన్నా బిల్లు మాత్రం రూ.2,657 వచ్చిందంటూ బిల్లులు చూపారు. ఎస్సీ సామాజిక తరగతికి చెందిన సిద్ధయ్య గత నెలలో 205 యూనిట్ల విద్యుత్ వాడినట్లు చూపి రూ.1283 బిల్లు, ఇతర ఛార్జీలు రూ.1374 కలిపి మొత్తం రూ.2,657 చెల్లించాలన్నారని, చెల్లించకుంటే కనెక్షన్ కట్ చేస్తామనడంతో చెల్లించానని వివరించారు. తమ ఇంట్లో అద్దెకుంటే వారికి రూ.2022 బిల్లు వచ్చినట్లు మరొకరు చూపారు.

ఈ సంద్భంగా రామారావు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఈనెల 16న స్థానిక కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాకు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. విద్యుత్ బిల్లుల అంశాన్నీ అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ.అప్పారావు, ఎం.రవి, ఎస్ఎస్ చెంగయ్య, పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, సీనియర్ నాయకులు జెవి రాఘవులు, జొన్న శివశంకరరావు, నాయకులు బి.శ్రీనివాసరావు, ఎం.పకీరయ్య, పి.బాలకృష్ణ, డి.వెంకటరెడ్డి, బి.వెంకటేశ్వరరావు, జె.బాలరాజు, ఎం.భాగ్యరాజు, వి.వెంకటేశ్వరరావు, బి.కోటేశ్వరి, మేరమ్మ, ఎం.బాలాజీ, ఎం.చలపతిరావు, జె.శివభావన్నారాయణ, టి.శ్రీరాములు, కె.ఏడుకొండలు, ఇ.కాటమరాజు, జి.దుర్గాప్రసాద్, ఎస్.కోటేశ్వరరావు, కె.ప్రకాశరావు, జి.నాగేశ్వరరావు, ఎం.రాజముని, ప్రజానాట్య మండలి కళాకారులు డి.శ్రీనివాసరావు, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కేంద్రంగా చిలకలూరిపేట



స్థలం మ్యాపును పరిశీలిస్తున్న మంత్రి రజిని

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చిలకలూరిపేటను ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. చిలకలూరిపేట పట్టణం పురుషోత్తమ పట్టణంలో ఐదెకరాల దేవదాయశాఖ భూమిలో టిటిడి కళ్యాణ మండపం, వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆ ప్రాంతాన్ని మంత్రి మంగళవారం సదర్శించారు. చీరాల మండలం వాడరేవు గ్రామం కోదండరామస్వామి ఆలయానికి సంబంధించి పురుషోత్తమ పట్టణం గ్రామానికి ఆనుకుని ఐదు ఎకరాల దేవదాయశాఖ భూమి ఉందని ఈ భూమిని దేవదాయశాఖ నుంచి టిటిడికి బదలాయిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఆలయ నిర్మాణానికి రూ.75 లక్షలు, కల్యాణ మండపం నిర్మాణానికి రూ.2.5 కోట్లు మంజూరు చేస్తూ టిటిడి పాలకమండలి నిర్ణయించినట్లు చెప్పారు. గ్రామస్తుల భాగస్వామ్యం కింద చెల్లించాల్సిన రూ.68.75 లక్షలను తమ కుటుంబం నుంచి తామే చెల్లించామని తెలిపారు. శ్రీవాణి ట్రస్టు పేరుతో తన భర్త కుమారస్వామి సంబంధిత చెక్కులను టిటిడికి అందజేశారని తెలిపారు. పురుషోత్తమ పట్టణంలో రూ.3 కోట్లతో వేణుగోపీనాథస్వామి ఆలయాన్ని నిర్మించామని, ఇందుకోసం ప్రభుత్వం నుంచి రూ.1.5 కోట్లు, టిటిడి నుంచి మరో రూ.1.5 కోట్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నానని చెప్పారు. బొప్పూడి కొండపై ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుంచి రూ.30 లక్షలు మంజూరు చేసిందని, అదే గ్రామంలో చెన్నకేశవులస్వామి, శివాలయాల అభివృద్ధికి రూ.కోటి మంజూరయ్యాయని తెలిపారు. కొండవీడు అభివృద్ధి పనుల్లో భాగంగా లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేసిందిని, చెంఘీజ్‌ఖాన్‌పేటలో వెన్నముద్ద వేణుగోపాలస్వామి ఆలయాన్ని అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని మంత్రి చెప్పారు.

శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుండాల రాకేష్

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

ఐఎస్ఒ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నరసరావుపేటకు చెందిన గుండాల రాకేష్ ఎంపికయ్యారు. ఈ మేరకు శ్రీశ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి నుండి ఉత్తర్వులను రాకేష్ మంగళవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తెలుగు వెలుగుల పరిమళాలను వెదజల్లుతూ, తెలుగు భాషాభివృద్ధికి అమూల్యమైన సేవలు అందిస్తున్న ప్రఖ్యాతిగాంచిన శ్రీశ్రీ కళా వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

10 రోజుల్లో 13.7 లక్షల ఓపీ సేవలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

జగనన్న ఆరోగ్య సురక్షతో సంచలన ఫలితాలు వస్తున్నాయని, తొలి పది రోజుల్లో 4,041 వైద్యశిబిరాల్లో 13.7 లక్షల ఓపీ సేవలు నమోదయ్యాయని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. పట్టణంలోని పురుషోత్తమ పట్టణంలో వైద్య శిబిరాన్ని మంగళవారం సందర్శించారు. మొత్తం 10,057 వైద్య శిబిరాలు నిర్వహించబోతున్నామని, ఈ శిబిరాల్లో వైద్య సేవలు అందించేందుకు 4 వేల నుంచి 5 వేల మంది ప్రత్యేక వైద్య నిపుణులను నియమించామని తెలిపారు. ఇప్పటివరకు 34 వేల మంది రోగులకు మెరుగైన వైద్యం అవసరం ఉందని గుర్తించి పెద్దాస్పత్రులకు సిఫారుసు చేశారని తెలిపారు. వీరందరికీ ఎంత ఖర్చయినా ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందిస్తుందని చెప్పారు. వీరి ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు డీఎంఅండ్ హెచ్‌వోలు, ఆయా గ్రామాల సీహెచ్‌వోలు, ఎఎన్ఎంలు పర్యవేక్షిస్తుంటారని పేర్కొన్నారు. వీరు ఆరోగ్యం తిరిగి పూర్వస్థితికి వచ్చే వరకు పర్యవేక్షణ ఉంటుందని, ఆ

తర్వాతే వారి కేసు ఆన్‌లైన్‌లో ముగస్తుందని వివరించారు. పురుషోత్తమ పట్టణంలోనే మంగళవారం ఒక్క రోజే 500 మందికిపైగా వైద్యం కోసం వచ్చారని అన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-తాడేపల్లి

విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నులకపేట ప్రాంతంలోని బాబూజగ్జీవన్‌రామ్‌కాలనీ, ఇస్లాంపేట, లెనిన్‌నగర్, ప్రకాష్‌నగర్, జిన్నా కొట్లు, పాత పంచాయతీ కార్యాలయం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిఇ అక్కల సత్యనారాయణ, ఎఇ షణ్ముఖరావు ఓ ప్రకటనలో తెలిపారు.

బ్రిడ్జి కింద చిక్కుకున్న లారీ

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలో బోటుయార్డు దాటిన తరువాత బకింగ్ హోమ్ కాలువపై నిర్మించిన బ్రిడ్జి కింద పది టైర్ల లారీ ఆగిపోయింది. డ్రైవర్ గమనించ కుండా వాహనాన్ని వేగంగా పోనివ్వడంతో రైల్వే అధికారులు ఏర్పాటు చేసిన బారీకేడ్లు కూలిపోయాయి. ఈ ప్రాంతంలో తీవ్ర మలుపు ఉంది. అధికారులు వెంటనే చొరవ చూపి లారీని తొలగించకపోతే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది.

వృద్ధురాలి మీద దాడి చేసి పట్టపగలు చోరీ

20 సవర్ల బంగారం, రూ.పదివేలు అపహరణ

ప్రజాశక్తి - మేడికొండూరు

పట్ట పగలు ఒంటరిగా ఉండే మహిళల నివాసాలను గుర్తు తెలియని దొంగలు టార్గెట్ చేశారు. పట్టపగలు ఇంట్లోకి దూరి ఇనుప రాడ్డులతో మహిళలను దాడి చేసి గాయపరిచారు. అరిస్తే చంపేస్తామని బెదిరించి ఇంట్లో ఉన్న విలువైన బంగారు నగలను అపహరించుకుపోయారు. ఈ సంఘటన మండలంలోని భీమినేని వారిపాలెం గ్రామంలో మంగళవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో చోటు చేసుకుంది. మేడికొండూరు సిఐ వాసు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన కేశినేని అంజమ్మ, హైమావతి తల్లి కూతుళ్లు. అంజమ్మ భర్త ఇటీవల మరణించడంతో తల్లి హైమావతి వద్ద ఉంటుంది. వీరికి గేదెలు ఉండడంతో గేదెలు మేపడానికి మంగళవారం మధ్యాహ్నం సమయంలో పొలానికి వెళ్ళింది, సాయంత్రం ఐదు గంటల సమయంలో తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి తన తల్లి హైమావతి రక్తపు గాయాల తో కింద పడిపోయి ఉండటం గమనించి వెంటనే లోపలికి వెళ్లి చూడగా ఇంటిలోని వస్తువులు చిందరవందరగా పడి ఉండటం గమనించింది.

ఘటనా స్థలిని పరిశీలిస్తున్న పోలీసులు

దొంగల దాడిలో గాయపడిన వృద్ధురాలు

ఇంటికి చుట్టుపక్కల వారిని కేకలు వేసి పిలిచింది. ఇంటిలోనికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి హైమావతిపై దాడి చేసి ఇంటి ఆవరణలో ఉన్న గడ్డ పొలుగుతూ ఇంటి తలుపులు పగలగొట్టి ఇంటిలోనికి ప్రవేశించి అలమారలో ఉన్న బంగారపు గాజులు, పులిగోరు, చెవి పోగులు,గొలుసు, రూ.పదివేల నగదును అపహరించుకు పోయినట్లు తెలిపారు. బాధితురాలు అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సిఐ తెలిపారు. గాయపడిన వృద్ధురాలు హైమావతిని చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రికి తరలించారు.

సిఎంను కలిసిన అప్పిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

శాసనమండలిలో ప్రభుత్వ విప్ ఎల్.అప్పిరెడ్డి మంగళవారం తాడేపల్లిలోని నివాసంలో సిఎం జగన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. తనను విప్‌గా నియమించినందుకు సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. పలు అంశాలపై చర్చించారు. అప్పిరెడ్డితో పాటు సిఎంను కలిసిన వారిలో ఎమ్మెల్సీ తలశిల రఘురాం ఉన్నారు.

నాటు సారా విక్రేత అరెస్టు

ప్రజాశక్తి - అచ్చంపేట

నాటు సారా విక్రయిస్తున్న అచ్చంపేట మండలం రోకలిగుంట వారిపాలెం గ్రామానికి చెందిన నాగేశ్వరరావును అచ్చంపేట పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అచ్చంపేట ఎస్ఐ మణికృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ అజ్ఞాన వ్యక్తి ఇచ్చిన సమాచార మేరకు నాటు సారాయి తయారు చేసి విక్రయానికి సిద్దమైన నాగేశ్వరావును తన సిబ్బందితో పట్టుకొని అతని వద్దనుండి 5 లీటర్లు నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 300 లీటర్లు బెల్లం ఊటను, 3 ప్లాస్టిక్ డ్రమ్ములను ధ్వంసం చేశామని తెలిపారు. నాగేశ్వరరావు పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ఈ విధంగా ఎవరైనా నాటుసారాయి తయారీ చేస్తున్న, అమ్మినా లేదా నాటుసారాయి కాయటానికి అవసరమయ్యే నల్లబెల్లం, పటిక మొదలగు ముడి పదార్థాలను సప్లయ్ చేసినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మణికృష్ణ తెలిపారు.

సెల్ ఫోన్ షాపులలో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని పలు ప్రాంతాల్లో మంగళవారం విజిలెన్సు తనిఖీలు నిర్వహిం చారు. కొత్త పేట, బ్రాడిపేట, అరండల్ పేట ప్రాంతాలలో 10 దుకాణాల్లో విజిలెన్సు, తూనికలు-కొలతల శాఖ అధికారులతో కలసి తనిఖీలు చేశారు.ఎంఆర్‌పి, వినియోగదారుల రక్షణకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. ఎటువంటి వివరాలు లేకుండా విడి పరికాల విక్రయాలపై కేసులు నమోదు చేశారు. ఐదుగురు వ్యాపారుల నుంచి రూ.70 వేలు జరిమానా వసూలు చేశారు. మిగతా వారికి నోటీసులు జారీ చేశారు. తనిఖీలలో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్లు శ్రీహరి రావు, శ్రీనివాసులు రెడ్డి, తూనికలు-కొలతలశాఖ అధికారి శ్రీ సునీల్ రాజు పాల్గొన్నారు.

ప్రాతూరు రోడ్డు మూసివేతతో ఇక్కట్లు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు నేపథ్యంలో మంగళవారం ఉదయం సిఐడి అధికారులు లోకేష్‌ను విచారించేందుకు, ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి సమీపంలో ఉన్న సీట్ కార్యాలయానికి తీసుకు వచ్చారు. దీంతో తెలుగుదేశం శ్రేణులు ప్రాతూరు రోడ్డు వద్దకు చేరుకున్నారు. పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రాతూర్ రోడ్డు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి, రోడ్డు మూసివేశారు. జాతీయ రహదారి ప్రాతూరు రోడ్డు నుండి కుంచనపల్లి, ప్రాతూరు, గుండి మెడ, చిర్రావూరు వైపు వెళ్ళు గ్రామస్తులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు తెలుగుదేశం జాతీయ కార్యదర్శి లోకేష్ ను, సిఐడి అధికారులు విచారణ చేపట్టిన నేపథ్యంలో ఆ రోడ్డు వైపు ప్రయాణించే విద్యార్థులు, వ్యవసాయ పనులకు వెళ్లి వ్యవసాయ కూలీలు, రైతులు కుంచనపల్లి ఊళ్లో నడి ఇతర గ్రామాలకు ప్రయాణం చేయవలసి వచ్చింది.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT:NARASARAOPET
Dispute. No. 107/2021

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD., Piduguralla Branch
Represented by its, Legal Officer.
... Disputant
A N D
Areti Nageshwar Rao & Other
... Opponents

To
1. Areti Nageswara Rao, S/o. Sathyanaryana,Hindu, aged about: 38 years,Occ: Business.,R/o.H.No.13-35/1, Janapadu Road,Piduguralla Town, Guntur Dist.
2. Vutukuri Satyanarayana, S/o. Satyanarayana ,Hindu, aged about 48 years,Occ: Business,R/o.H.No.16-594, Behind Anjireddy Hospital,Piduguralla Town, Guntur Dist.
3. Chintirala Kiran Babu, S/o. Suraiah, Hindu,aged about 32 years,Occ: Police Constable-3748,R/o.H.No.1-116, Karampudi Post,Sattenapalli Mondal,Guntur Dist.
4. Vajragiri Pedda Venkateswarlu, S/o. Venkateswarlu, aged about 54years, Occ: RTC Conductor-725321, R/o. Nakrekal Post & Mondal,Guntur Dist.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 21-10-2023

Hence, you are hereby informed to appear before this court on 21-10-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT: NARASARAOPET
Dispute. No. 51/2021

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Sattenapalli Branch
Represented by its, Legal Officer.
... Disputant
A N D
Patibandla Rayappa & Other
... Opponents

To,
1. Patibandla Rayappa,S/o.Peter, aged about: 33years, Occ: RTC Driver, R/o.H.No.16-6-40/1, Anji Reddy Hospital, Piduguralla Town, Guntur Dist.
2. Madduri Ashok,S/o.Basavaiah, Hindu, aged about 41 years,Occ: RTC Driver, R/o.H.No.1-58-3, Cheruvkatta Bazar, Piduguralla Town, Guntur Dist.
3. Posipogu Gangadhar Rao, S/o. Veera Swamy, Hindu,aged about 41 years,Occ: RTC Driver,R/o.H.No. 8-20,Do Beloru, Krosuru Post & Mondal,Guntur Dist.
4. Sali Chinnappa , S/o. Rayappa, Hindu, aged about 56years,Occ: RTC Conductor, R/o.H.No.2-111,Kantepudi Post,Kattavaripalem Village, Sattenapalli Mondal,Guntur Dist.
5. Anna Mallikarjuna Reddy,S/o. Narapa Reddy,Hindu, Age about 29years, Occ: Driver, R/o.D.No. 16-272/B9/, 07th Line, Sri Nagar Colony, Guntur Town & Dist.
6. Yetukuri RamBabu,S/o. Nagaswara Rao, Hindu, aged about 32years, Occ: Conductor, R/o. D.No.5-2A,SC Colony, Nandigama Post,Sattenapalli Mondal, Guntur Dist.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 21-10-2023

Hence, you are hereby informed to appear before this court on 21-10-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

CHANGE OF NAME

I, PALVADHI SUBRAMANYAM (as per Recorded in my Passport No.L2226949), Residing at 10-4-103, Arandalpet, opp Annapurnamma Hospital, Narasaraopet, Palnadu District -522601, hereby declare that my name as per my Aadhar & PAN Cards is **PALVADI SUBRAMANYAM, S/o. ADHISESHAIAH.** Hence both name are one and Same.

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.పి. నెం. 39/2023

బిట్వీన్ :
సత్తెనపల్లి విజయలక్ష్మి W/o సునీల్, 35 సం॥లు, డోర్ నెం. 3-1-54, పాతూరు శివాలయం వద్ద, నరసరావుపేట పట్టణం, పల్నాడుజిల్లా .... పిటీషనర్
వర్సెస్
1) సాగిలి వెంకటరెడ్డి S/o కోటిరెడ్డి 55 సం॥లు, డోర్ నెం. 41-30/1-84/2, చలసాని నగర్, రాణిగారితోట, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.
2) బొందిలి కమలాబాయ్ W/o రామ్‌బాలాజీ సింగ్, 45 సం॥లు, డోర్ నెం. 3-2-6/107, చౌడేశ్వరి గుడివద్ద, పాతూరు, నరసరావుపేట పట్టణం, పల్నాడుజిల్లా.
3) వెనిగల నాగేశ్వరరావు, H/o సరస్వతి 55 సం॥లు, డోర్ నెం. 2-4-2/22, ఏనుగుల బజారు, బరంపేట, నరసరావుపేట పట్టణం, పల్నాడుజిల్లా.
4) నూనె లక్ష్మీనారాయణ S/o పున్నారావు, 38 సం॥లు, డోర్ నెం. 4-1-48, పాతూరు, నరసరావుపేట పట్టణం, పల్నాడుజిల్లా.
5) వుయ్యూరు నారాయణ S/o అంకమరావు, 58 సం॥లు, ఇస్కాన్ టెంపుల్ వెనుక, బరంపేట, నరసరావుపేట పట్టణం, పల్నాడుజిల్లా.
.... రెస్పాండెంట్లు

సదరు పై నెంబరు పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా ప్రకటించమని ఇందలి రెస్పాండెంట్లపైన ఐ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఐ.పి.లో ఏమైనా అభ్యంతరాలు వున్న యెడల ఈ ఐ.పి. దావాలో చూపబడిన రెస్పాండెంట్లు కాకుండా ఇంకా ఇతరులు ఎవరైనా వున్న యెడల శ్రీ కోర్టువారి యెదుట ది. **12-10-2023**వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.
వాయిదాతేది : 12-10-2023

ఇట్లు
జి.వి.సుబ్బారావు,
కె.సాంబశివరావు,
పిటీషనర్ తరఫు న్యాయవాదులు,
నరసరావుపేట. సెల్ : 9849361434

IN THE COURT OF HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, NARASARAOPET.
IP.NO:- 20/2022

Between:-
చిలమకూరి వెంకట్రావు ...పిటిషనర్
V/S
సోము నాగేశ్వరరావు మరియు 21 మంది ఇతరులు ...రెస్పాండెంట్స్.

R6) ధూళిపాళ్ల సురేష్‌బాబు S/o Unknown డోర్ నెం. 2-3-38/42, సింధు స్కూల్ ఎదురు, కరెంటు ఆఫీసు దగ్గర, రాజేష్ ఎన్‌క్లేవ్, నరసరావుపేట పట్టణం & మండలం, పల్నాడు జిల్లా.

సదరు పై నెం. ఐపి దావాలో పిటిషనర్ తనను ఇన్సాల్వెన్సీగా డిక్లిర్ చేయమని కోరుతూ దాఖలు చేయగా సదరు పిటిషన్‌లో R6 లకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు శ్రీ కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా మీ నోటీసు నిమిత్తం ది. 17-10-2023కి వాయిదా వేసి ఉన్నారు.కావున సదరు వాయిదా రోజున ఉదయం 10:30 గం.ని లకు మీరు స్వయంగా కానీ లేదా న్యాయవాది గారి ద్వారా కానీ శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావాను మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయ డమైనది.

కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా. ది. 17-10-2023

ఇట్లు.
శ్రీరామినేని ప్రసాద్,
పిటిషనర్ తరపు న్యాయవాది, నరసరావుపేట,
Cell.No:- 8341303388, 8106760799.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది.

పల్నాడు జిల్లా, నరసరావుపేట పట్టణం శ్రీరాంపురంకు చెందిన భీమవరపు భాగ్యలక్ష్మి w/o ఉమామహేశ్వర శర్మ (లేట్)మరియు నా కుమారుడు భీమవరపు బాల బ్రహ్మాచారి అను మేము యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా భర్త ఉమామహేశ్వర శర్మ(లేట్) మరియు అతని తండ్రి నాకు మావయ్య అయిన భీమవరపు వెంకట సుబ్బారావు(లేట్) ల వలన పై అడ్రెస్‌లో డోర్.నెం. 7/228, అసెస్మెంట్ నెం.4644 గల ఇంటికి సంబంధించి నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన (డాక్యుమెంట్ నెం.753/1955) ఒరిజినల్ డాక్యుమెంటును 29-09-2023న జిరాక్స్ నిమిత్తం పట్టణంలోని బ్యాంక్ స్ట్రీట్ కు వెళుతుండగా మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. సదరు ఆస్థికి సంబంధించి పత్రాలు ఏ బ్యాంకు నందు కానీ బయట వ్యక్తుల వద్ద తాకట్టు పెట్టడం గాని అమ్మి ఉండటం కానీ ఏమియును చేయలేదు. సదరు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్ లో తెలియపరచగలరు. అట్లు కాకుండా డాక్యుమెంట్లు దొరికిన వారు వాటిని దుర్వినియోగం పరిస్తే చట్ట పరంగా మేము తీసుకునే చర్యలకు బాధ్యుల గుదురు.

ఇట్లు.
భీమవరపు భాగ్యలక్ష్మి,
భీమవరపు బాల బ్రహ్మాచారి.
సెల్ నెం :**7207456133.**

కష్ట పడితే విజయాలు సాధ్యమే

ప్రజాశక్తి - మాచర్ల

విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలను ఎంచుకుని, వాటి కోసం కష్ట పడితే విజయం సాధించొచ్చని కృష్ణవేణి జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ వెంకటరామయ్య అన్నారు. స్థానిక కబుష్ణవేణి జూనియర్ కాలేజి ఆవరణలో మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకలు జరిగాయి. వెంకటరామయ్య మాట్లాడుతూ విద్యారంగంలో కూడా పోటీతత్వం బాగా పెరిగినట్లు చెప్పారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో చదువుల కోసం తమ పిల్లల్ని పంపిస్తున్నారని, వారి ఆశలను తీర్చేందుకు విద్యార్థులు కూడా కృషి చేయాలని చెప్పారు. విద్యార్థి దశలో కాలేజి జీవితం కీలకమని, ఇప్పుడు ప్రస్ఫుదారి పడితే, ఆ ప్రభావం జీవితం మీద పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జెడ్‌పి బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం షకీనా, సీనియర్ లెక్చరర్స్ కేశం ఆదినారాయణ, జి.సుబ్బారావు పాల్గొన్నారు.

వాలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలో ఖాళీగా ఉన్న వార్డు వాలంటీర్ పోస్టులను భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహనరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పురపాలక సంఘం పరిధిలో నాలుగు వాలంటీర్ పోస్టులకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్‌ఎస్‌సి, అందుకు సమానమైన పరీక్షల్లో ఉత్తీర్ణులైనవారు అర్హులని, అభ్యర్థులు ఈ నెల 13వ తేదీలోగా ఆన్‌లైన్ http://40.81.241.107/APVOLUN-TEER20/ నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మీరు పన్నులు కడితే వారికి జీతాలిస్తాం..

ప్రజాశక్తి - క్రోసూరు

పంచాయతీలో ఏ సమస్య ఉన్నా తమకు చెప్పాలని మండల కేంద్రమైన క్రోసూరు సర్పంచ్ ఎం.చందమామ, ఉపసర్పంచ్ షేక్ మస్తాన్ అన్నారు. గ్రామ శివారు ఎర్రబాలెంలో మంగళవారం నిర్వహించిన గ్రామ సభలో వారు మాట్లాడుతూ ఇంటి పన్నులు వెంటనే కడితే పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని అన్నారు. విద్యుత్ బల్బులు వెలగక పోతే పంచాయతీ కార్యదర్శి పంతులు నాయక్‌కు చెప్పాలన్నారు. డ్రైనేజీ వ్యవస్థను కూడా సరిచేస్తామన్నారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సహకారంతో ఇప్పటికే చాలావరకు సిమెంట్ రోడ్లు పూర్తయ్యాయని, సైడ్ కాల్వలు కూడా నిర్మిస్తామని చెప్పారు. సభలో జెడ్‌పిటిసి జమీలా గఫూర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ జి.దాసు, వి.అప్పారావు, ఉపాధి హామీ ఎపిఒ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి పంతులు నాయక్, ఎర్రబాలెం సచివాలయం కార్యదర్శి సాంబశివరావు, క్రోసూరు-2 కార్యదర్శి ఖాజావలీ, ఆర్.హనుమంతరావు, జూనియర్ అసిస్టెంట్ ఆదినారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉపసర్పంచ్ షేక్ మస్తాన్

ఉపాధ్యాయ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నారాయణ

ప్రథమ వర్ధంతి సందర్భంగా యుటిఎఫ్ నాయకుల నివాళి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

యుటిఎఫ్ నేత నాగటి నారాయణ లేని లోటు విద్య రంగానికి తీరనిదని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అన్నారు. యుటిఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన నాగటి నారాయణ ప్రథమ వర్ధంతిని నరసరావుపేటలోని యుటిఎఫ్ పల్నాడు జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభకు ప్రేమ్‌కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడారు. 2000 సంవత్సరంలో కాకినాడలో జరిగిన రజతోత్సవాల్లో బాధ్యతలు చేపట్టిన నాటి నుండి రాష్ట్ర విభజన జరిగే వరకు ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షునిగా, ఎస్‌టిఎఫ్ఐ జాతీయ

నాగటి నారాయణ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఉపాధ్యక్షునిగా నారాయణ సుదీర్ఘకాలం పని చేశారని గుర్తు చేశారు. యుటిఎఫ్ బలోపేతంతో పాటు ఉపాధ్యాయ సమస్యలపై అనేక ఉద్యమాలు నడిపారన్నారు. గిరిజన విద్యాభ్యున్నతి, ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు. సోదర ఉపాధ్యాయ సంఘాలతో కలిసి ఐక్య ఉద్యమాలలో అగ్రగామి నాయకుడిగా వ్యవహరించారని, అనేక విజయాలు సాధించడంలో కీలకమైన పాత్ర పోషించారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా సంఘం విస్తరణ, బలోపేతానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యకర్తలను గుర్తించి నాయకులుగా తీర్చిదిద్దారని, పిఆర్‌సి చర్చ సందర్భంగా ముఖ్యమంత్రిని సైతం ఢీకొన్న ధైర్యశాలి అని కొనియాడారు. యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారధి మాట్లాడుతూ నాగటి నారాయణకు పల్నాడు ప్రాంత ఉపాధ్యాయులతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. పల్నాడు ప్రాంతంలో అనేక ఉద్యమ శిక్షణ తరగతులు బోధించి కార్యకర్తల్లో ఉద్యమ స్ఫూర్తి నింపారని అన్నారు. ఆయన వ్యక్తిత్వం, అలుపెరగని పోరాట పటిమ ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం.మోహన్‌రావు, ఎ.భాగ్యేశ్వరిదేవి, జమాల్, ఖాసింపీరా, కె.రవిచంద్రశేఖర్, వై.శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వరరావు, డి.కోటేశ్వరరావు, పి.యోనా, షరీఫ్ పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన లేకుండా పవన్ వ్యాఖ్యలు

సచివాలయం, ఆర్‌బికె భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

ప్రజాశక్తి-ఈపూరు

పేదల సంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని ఎ.ముప్పాళ్లలో నూతన సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలను మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి బ్రహ్మనాయుడు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు గ్రామస్థాయిలో మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సంక్షేమ పథకాలపై అవగాహన లేకుండా జనసేన అధినేత పవన్‌కల్యాణ్ మాట్లాడుతున్నారని, క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఫలితాలు తెలుస్తాయని చెప్పారు. సచివాలయ భవన నిర్మాణానికి స్థలం ఇచ్చిన దాతలను అభినందించారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.

సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

కార్యక్రమంలో తహశీల్దార్ అచ్యుత వెంకట సుధాకర్, ఎంపిడిఒ ఎవి రంగనాయకులు, జెడ్‌పిటిసి బి.చౌదయ్య, సర్పంచ్ బి.రమ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు షేక్ షమీమా, వైసిపి మండల కన్వీనర్ కె.దేవరాజ్, ఈపూరు సొసైటీ అధ్యక్షులు బి.బుజ్జి, జి.వెంకట హనుమయ్య పాల్గొన్నారు

జీవామృతం తయారీపై వివరిస్తున్న అధికారులు

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి - క్రోసూరు

ప్రకృతి వ్యవసాయంపై మండలంలోని దొడ్లేరులో రైతులకు అధికారులు మంగళవారం అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం పల్నాడు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అమల కుమారి, స్టేట్ ఎస్ఆర్‌పి రామచంద్రన్ హాజరై పలు అంశాలపై వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఆచరించడం ద్వారా రైతులకు పెట్టుబడులు తగ్గుతాయని, నాణ్యమైన ఉత్పత్తులు లభిస్తాయని, ఆదాయమూ బాగుంటుందని చెప్పారు. జీవామృతం తయారీని వివరించారు. కార్యక్రమంలో విఎఎ అమల, దివ్య, రైతులు పాల్గొన్నారు.

సెపక్‌తక్రా ఉమ్మడి గుంటూరు జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా సెపక్‌తక్రా బాలబాలికల జట్ల ఎంపికలు చేపట్టారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో మండలంలోని గుడిపూడి జెడ్‌పి పాఠశాలలో మంగళవారం నిర్వహించిన పోటీల్లో సెలక్షన్ కమిటీ సభ్యులుగా లాకు పిచ్చయ్య, బి.అనిల్ దత్త నాయక్, జె.రమణమ్మ, కె.సునీత, కె.శశికళ వ్యవహరించారు. ఎంపికైన వారు త్వరలో నిర్వహించే 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొంటారని సభ్యులు తెలిపారు. ఎంపికలను హెచ్‌ఎం టి.సోమనాథ్, కె.వెంకట్రావు, పిఇటిలు సి.హెచ్.సుధారాణి, ఎం.నరసింహారావు, బి.తులసీరామ్ నాయక్ పర్యవేక్షించారు.

అండర్-14 బాలుర జట్టు : బి.అనిల్ కుమార్, పి.నవీన్, బి.నాని, ఎం.ప్రభుదాసు, డి.జాన్సన్, స్టాండ్‌బై... బి.మనోహర్, కె.సామ్యూల్‌రాజు,

అండర్-14 బాలికల జట్టు : షేక్ మెహరున్నీసా, కె.వర్షిత, డి.దివ్య, టి.నాగసాయి మహేశ్వరి, డి.హరిప్రియ

అండర్-17 బాలుర జట్టు : బి.నిరీక్షణ బాబు, పి.గోపీచంద్, పి.తేజ, ఎం.విజయ ఆనంద్, పి.శౌరికిరణ్, స్టాండ్ బై... కె.ప్రేమరాజు, కె.అశోక్

అండర్-17 బాలికల జట్టు : కె.జ్యోతి, ఎ.చంద్రమానస, ఎస్.సునీత, ఎ.అభిలాషిక, బి.దుర్గా మహేశ్వరి, స్టాండ్ బై... ఎస్.వెంకట రవళి, షేక్ సుహానా ఎంపికయ్యారు.

ఎండిపోయిన ఓగేరు వాగు

అల్లాడిస్తున్న ఎండలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

నియోజకవర్గంలో నాలుగు రోజులుగా ఎండ తీవ్రత పెరిగింది. ఫ్యాన్లు ఎక్కువగా వినియోగించాల్సి వస్తోంది. మరోవైపు కరెంటు బిల్లుల భయం పట్టుకుంది. ఇంట్లో ఉంటే విద్యుత్ వినియోగం పెరుగుతుందని, బయటకు వెళ్లాలంటే ఎండ తీవ్రంగా ఉంటోందని పట్టణ వాసులు ఆందోళన పడుతున్నారు. పైరుగాలి, పచ్చని చెట్ల కోసం వెదుకుతున్నారు. మరోవైపు వానలేక పైర్లు బెట్టకొస్తున్నాయని. కుంటల్లో, వాగుల్లో చుక్క నీరైనా లేక పశువులు అల్లాడుతున్నాయి.

యానిమేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

టార్గెట్లతో వేధింపులు మానుకోవాలి - కలెక్టరేట్ ఎదుట 36 గంటల ధర్నా ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

యానిమేటర్లకు రాష్ట్ర ప్రభుత్వం రకరకాల నిబంధనలు విధిస్తూ వేధింపులకు గురి చేస్తుందని యానిమేటర్స్ ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ అన్నారు. యానిమేటర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద 36 గంటల ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యానిమేటర్లకు మూడేళ్ల కాల పరిమితి, 45 సంవత్సరాల వయోపరిమితి విధించటం వల్ల వారిలో అభద్రతా భావం నెలకొన్నదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు 62 ఏళ్లకు రిటైర్మెంట్ వయస్సు పెంచిన ప్రభుత్వం యానిమేటర్లకు మాత్రం ఇలాంటి వింత నిబంధనలు విధించటం శోచనీయమన్నారు. యానిమేటర్లకు రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా యానిమేటర్లకు రూ.10వేల వేతనం ఇస్తున్నామని అబద్దాలు చెప్పటం సరికాదన్నారు. కేవలం రూ.8వేలు ఇస్తున్నారని, అవి కూడా విఒల ఖాతాల్లో వేస్తూ వారి

ధర్నాలో మాట్లాడుతున్న యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ

దయాదాక్షిణ్యాలపై ఆధారపడే విధంగా చేస్తున్నారన్నారు. యానిమేటర్లకు ఫార్మింగ్, నాన్ ఫర్మింగ్ కార్యక్రమాలకు సంబంధించిన టార్గెట్ పెిధించి వేధింపులకు పాల్పడటం మానుకోవాలని అన్నారు. విత్తనాలు, గేదెలు, బర్రెలు, గొర్రెలు కొనిపించాలని టార్గెట్లు విధిస్తున్నారన్నారు. అయితే మార్కెట్ రేటు కంటే అధికంగా రేట్లు పెట్టి కొనిపించాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. సభ్యులకు అవసరం ఉన్నా లేకున్నా వారితో కొనిపించాలని బలవంతం చేస్తున్నారన్నారు.క్షేత్ర స్థాయి పరిస్థితులకు భిన్నంగా టార్గెట్లు విధిస్తూ వేధింపులకు పాల్పడటం ఇప్పటికైనా మానుకోవాలని డిమాండ్ చేశారు. డ్వాక్రా మహిళలను అప్పుల ఊబిలోకి దింపొద్దని కోరారు. యానిమేటర్లకు మహిళా మార్టులలో సరుకులు కొనుగోలుకూ టార్గెట్లు పెడుతున్నారన్నారు. అలాగే లోకోస్ యాప్‌లో డ్వాక్రా గ్రూపుల వివరాలు అప్లోడ్ చేయాలని చెబుతున్న ప్రభుత్వం, అప్లోడ్ చేయటానికి కావలసిన మొబైల్, నెట్‌వర్క్ మాత్రం ఇవ్వట్లేదన్నారు. ఇదే విధానాలు కొనసాగితే భవిష్యత్తులో జరిగే ఆందోళనకు అధికారులు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ధార్నలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దెబోరా, నాయకులు పద్మ, కనకదుర్గ, ఆదిలక్ష్మి, రేణుక, పార్వతి, సంధ్యారాణి, దేవి పాల్గొన్నారు.

పలుచోట్ల ఘనంగా మానసిక ఆరోగ్య దినోత్సవం

డాక్టర్ కిరణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మానసిక ఆరోగ్యాన్ని మరింతగా మెరుగు పర్చుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. మంగళవారం మానసిక వైద్య విభాగం వార్డులో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జరిగిన అవగాహన సమావేశం లో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం స్పీడ్ యుగం లో చాలావరకు మానసిక వత్తిడితోనే ఎక్కువ మంది జీవిస్తున్నట్లు కనపడుతోందని డాక్టర్ కిరణ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజు ఉండే ఒత్తిళ్ళు మనల్ని హరించి వేస్తోందని అందుకు అవసరమైన ప్రశాంత వాతావరణాన్ని కల్పించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఉమాజ్యోతి, వెంకట కిరణ్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు సూపరింటెండెంట్‌ను సన్మానించారు.

ఆర్‌విఆర్‌లో..

ప్రజాశక్తి-గుంటూరు :విద్యార్థి నైపుణ్యాల సామర్థ్యాన్ని పెంచుకోవటంలో మానసిక ఆరోగ్యస్థితి ప్రభావం ఎంతగానో ఉంటుందని ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ కంటా జగదీష్ అన్నారు. మంగళవారం వరల్డ్ మెంటల్ హెల్త్‌డే సందర్భంగా ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలోని విద్యార్థులు, అధ్యాపకులకు మానసిక ఆరోగ్య రక్షణకు 'మెంటల్ హెల్త్ ఈజ్ యూనివర్సల్ హ్యూమన్‌రైట్' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో ముఖ్యవక్తగా పాల్గొన్న డాక్టర్ కంటా జగదీష్ మనిషి జీవితంలో వివిధ దశలలో సంభవించే మానసిక ఆరోగ్య స్థితి, దాని ప్రభావం ఏవిధంగా చూపుతుంది అనే అంశాలను, దాని రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. ప్రతి వ్యక్తి ఉజ్వల భవిష్యత్‌కు విద్యార్థి దశ కీలకమని, యువత ఆనందానికి ప్రేరేపించే మత్తు పదార్థాల వినియోగం వల్ల మనిషి మానసిక ఆరోగ్య స్థితి అధోగతికి చేరి, జీవితాన్ని నాశనం చేస్తుందన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, సహజంగా ఎదురయ్యే వివిధ రకాల ఒతిళ్లను అధిగమించేందుకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

ఆర్‌విఆర్‌లో డాక్టర్ జగదీష్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

కెఎల్‌యులో ..

మాట్లాడుతున్న డాక్టర్ మానస కాజ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మానసిక ఆరోగ్యమే మహోన్నత శక్తికి మూలమని విజయవాడకు చెందిన ప్రముఖ మానసిక వైద్య నిపుణు లు డాక్టర్ మానస ఖాజా అన్నారు. కెఎల్ డీమ్డ్ యూని వర్శిటీలోని న్యూ సెమినార్ హాలులో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని వాల్యూ ఎడ్యుకేషన్ సెంటర్, మహిళా అభివృద్ధి సెల్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరయిన డాక్టర్ మానస ఖాజా పలువరు విద్యార్థులు అడిగిన సందే హాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో వర్శిటీ సైకాలజిస్టు ఎ.విజయ రత్నం విసి జి.పార్థసారధివర్మ ప్రసంగించారు.

కెఎల్‌యులో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని న్యాయ కళాశాల, ఇంటలెక్చువల్ ప్రోపర్టీ పిసిలిటేషన్ విభాగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మేధో సంపత్తి హక్కుల అంతర్జాతీయ సదస్సు కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో మంగళవారం ఘనంగా ప్రారంభమయింది. ఈ కార్యక్రమానికి ఎపి చాంబర్ ఆఫ్ కామర్స్ మరియు ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో విసి డాక్టర్ జి.పార్థ సారధి వర్మ ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, ఎన్.వెంకట్ రామ్, విభాగాధిపతి విజయసుధ, తదితరులు పాల్గొన్నారు.

అంధులకు ఆశాకిరణం పబ్బరాజు

వికలాంగులకు పురస్కారాలు ప్రదానం

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

శ్రీ షిర్డీసాయి దీన జన సేవాసమితి వ్యవస్థాపకులు పబ్బరాజు వెంకటేశ్వరరావు అంధుల పాలిట ఆశాకిరణంగా నిలిచారని పలువురు వక్తలు కొనియాడారు. మంగళవారం గుంటూరులోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గల బాలాజీ మండపంలో పబ్బరాజు వెంకటేశ్వరరావు రాజ్యలక్ష్మి మోమోరియల్ పురస్కార సభ జరిగింది. సభకు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా శాసనమండలి సభ్యులు కె. యస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ పబ్బరాజు వెంకటేశ్వరరావు సేవానిరతిని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, కార్పోరేట్ సంస్థలు అంధులు, వికలాంగుల అభివద్ధి కోసం కృషి చేయాలని కోరారు. వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ అంధులు, వికలాంగులు విద్యతోనే అభివృద్ధికి రాగలరని భావించి 1995లో శ్రీ షిర్డీసాయి దీన జన సేవాసమితిని స్థాపించి వేలాదిమంది అంధుల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పబ్బరాజు వెంకటేశ్వరరావు లోని లోటు పూడ్చలేనిదని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులుకొనియాడారు. ప్రపంచంలో ఉన్న అంధులలో ప్రతి ముగ్గురిలో ఒకరు ఇండియాలో ఉండటం దురదృష్టకరమన్నారు. పబ్బరాజు వెంకటేశ్వరరావు, రాజ్యలక్ష్మి స్మారక మానవ సేవా పురస్కారం 2023 ను మహారాష్ట్రకు చెందిన పాన్ ఇండియా ఆర్గనైజేషన్ అధినేత అంధులుగా ఉండి అత్యున్నత స్థాయికి చేరిన డాక్టర్ ఎస్. గోవిందరాజ్ కు, విజయనగరంలో మహారాజ గవర్నమెంట్ సంస్కృత కళాశాలలో ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న అంధులు డాక్టర్ గంటా జనార్ధన్ నాయుడుకు నిర్వాహకులు ఒక్కొక్కరికి రూ.లక్ష నగదు అందించి ఘనంగా సత్కరించారు. పబ్బరాజు వెంకటేశ్వరరావు, రాజ్యలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ఏ. పూర్ణ చంద్రరావు మేనేజింగ్ ట్రస్టీ పి.సత్యనారాయణమూర్తి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పూర్వ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రంగయ్య, అమరావతి జేఏసీ రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వరరావు, తదితరులు ప్రసంగించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

తైక్వాండో పోటీల్లో స్టెమ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

గుజరాత్‌లో ఈనెల 4న జరిగిన సిఐఎస్‌సిఇ నేషనల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ తైక్వాండో పోటీలలో స్టెమ్ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ రెవరెండ్ భరత్‌రెడ్డి తెలిపారు. అండర్ 14 కేటగిరీలో యం.అక్షర, ఎస్.కె.సనా, బి.అభిరామ్, ఆర్.నిశాంత్, ఎస్.కె.అబ్దుల్, సిహెచ్. బాజీ క్యాంస పథకాలు సాధించారన్నారు. పథకాలు సాధించిన విద్యార్థులందర్నీ పాఠశాల కరస్పాండెంట్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టెమ్ పాఠశాల విద్యార్థులను విద్యలోనే కాకుండా, క్రీడల్లోనూ ప్రతిభ చూపేలా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కోచ్ కాశీనాథ్‌ను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయులు వి.రమాదేవి, వై.విజయమోనిక తదితరులు పాల్గొన్నారు.

రేపు రాజధాని గ్రామాల్లో సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ :మంగళగిరి నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 3న ఉండవల్లి సెంటర్ నుండి ప్రారంభమైన ప్రజా చైతన్య పాదయాత్ర 10వ రోజు రాజధాని లోని నవులూరు గ్రామంలోకి 12వ తేదీ ఉదయం ఏడున్నర గంటలకు ప్రవేశిస్తుందని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాదయాత్ర బృందం నవులూరు నుండి బేతపూడి, కురగల్లు, నిడమర్రు గ్రామాలలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసు కుంటారని తెలిపారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా 12వ తేదీ సాయంత్రం 6 గంటలకు నిడమర్రు రావిచెట్టు సెంటర్ వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నట్లుగా తెలిపారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, పాదయాత్ర బృందానికి నాయకత్వం వహిస్తున్న సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు తదితర నాయకులు పాల్గొని ఉపన్యసిస్తారని రవి తెలిపారు.

న్యూ ప్యారడైజ్ బిర్యాని హోటల్ ప్రారంభం

ప్రజాశక్తి- మంగళగిరి

మంగళగిరి పట్టణంలో కొత్త బస్టాండ్ సెంటర్లో నూతనంగా నిర్మించిన న్యూ ప్యారడైజ్ బిర్యాని హోటల్‌ను మంగళవారం మాజీమంత్రి, గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు డొక్కా మాణిక్య వర ప్రసాద్ ప్రారంభించారు. కార్య క్రమంలో హోటల్ యజమాని కే ఉదయ భాస్కరరావు, కే బసవరాజు, ఈపూరి ఆదాం పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చాంద్‌బాషా

ఉద్యోగుల బకాయిలను విడుదల చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఉద్యోగులకు సెప్టెంబర్ 30లోపు చెల్లిస్తామన్న బకాయిలను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌భాషా కోరారు. మంగళవారం నగరం పాలెంలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఏడాది జులై 13న జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు సెప్టెంబర్ 30లోగా బకాయిలు చెల్లించాల్సి ఉందని, కానీ ఇంత వరకూ ఎటువంటి బకాయిలు చెల్లించలేదన్నారు. ఉద్యోగులందరూ బకాయిల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, మెడికల్ రియంబర్సెమెంట్, సరెండర్ లీవులు, మిగిలిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. అలాగే ఉద్యోగులకు రావాల్సిన సెప్టెంబర్ జీతాలు కూడా కొంత మందికి నేటికీ జమ కాలేదన్నారు. పెన్షన్లు కూడా కొంతమందికి అందలేదన్నారు. కావున బకాయిలన్నీ తక్షణమే చెల్లించాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్.కరిముల్లా షాఖాదరి, నగర శాఖ అధ్యక్షులు వై. నాగేశ్వరరావు నగర శాఖ ఉపాధ్యక్షులు రాధాకష్ణ సంయుక్త కార్యదర్శి కనకారావు, నాగభూషణం, ఓపిఎస్ సాధన సమితి కన్వీనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లతో మాట్లాడుతున్న కన్నా లక్ష్మీనారాయణ

కృష్ణా జలాలపై ఎమ్మెల్యేలు, మంత్రులను నిలదీయండి : కన్నా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కృష్ణాజలాల విషయంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి నోరు మెదపకుండా రైతులకు తీవ్ర అన్యాయం చేశారని టిడిపి సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. ఈ మేరకు పట్టణంలోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కుమ్మక్కై రాష్ట్రానికి ద్రోహం చేశారని అన్నారు. మాగాణికి నీరివ్వం.. ఆరుతడులకే ఇస్తామని చెప్పిన నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ విషయంలో గడపగపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే, మంత్రులను రైతులు నిలదీయాలని సూచించారు. సమావేశంలో నాయకులు ఎ.అమరేశ్వరరావు, ఎ.సాంబయ్య, కె.రామకృష్ణ, పి.వెంకట కోటయ్య పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల జీతాలివ్వండి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఉద్యోగ ఉపాధ్యాయులకు జీతాలు, కొంతమంది పెన్షనర్లకు పెన్షన్లు నేటికీ అందకపోవడం దారుణమని, ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కె.కోటేశ్వరరావు, కార్యదర్శి పి.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఎస్టీయు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ 11వ పిఆర్‌సి బకాయిలు, నాలుగేళ్ల డిఎ ఎరియర్స్, రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎర్న్డ్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ విడుదల చేయలేదని విమర్శించారు. వీటన్నింటినీ సెప్టెంబరు నెలాఖరు కల్లా పూర్తి చేస్తామని మంత్రుల కమిటీ ఇచ్చిన హామీ నెరవేరలేదన్నారు. దసరాకు ప్రకటించిన డిఎకు జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులకు నాలుగు నెలలైనా కొంతమందికి జీతాలింకా ఇవ్వపోవడం సరికాదన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వి.అక్కయ్య, నాయకులు సిహెచ్.మల్లేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు ఎం.కోటేశ్వరరావు, కార్యదర్శి షేక్ జమీర్ బాషా పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఉత్తమ అధ్యక్షులుగా ఓరుగంటి చెన్నకేశవరావుకు అవార్డు

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణం, పరిసర గ్రామాల్లో వాసవి క్లబ్ అందిస్తున్న సేవలకు గుర్తింపు లభించటం అభినందనీయమని క్లబ్ జోన్ ప్రెసిడెంట్ మేడం నాగేశ్వరరావు అన్నారు. మాచర్ల వాసవి క్లబ్ సేవలపై సమీక్ష చేసిన రాష్ట్ర కమిటీ ఉత్తమ అధ్యక్షుడిగా ఓరుగంటి చెన్నకేశవరావును ప్రకటించడంపై చెన్నకేశవరావును మంగళవారం సన్మానించారు. అవార్డును బాధ్యతగా తీసుకుని మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని మేడం నాగేశ్వరరావు అన్నారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు జరిగినట్లు తెలిపారు. ఇటీవల వికలాంగులకు ప్లాస్టిక్ అవయవాలు ఉచితంగా అందించేందుకు ప్రత్యేక క్యాంప్ నిర్వహించినట్లు చెప్పారు.

ఇనిమెళ్లలో భూ రీసర్వేపై కలెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలో జరుగుతున్న భూ రీసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు, సిబ్బందిని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. మండలంలోని ఇనిమెళ్లను మంగళవారం సందర్శించిన ఆయన సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. మూమెంట్ రిజిస్టర్లను పరిశీలించడంతోపాటు సచివాలయ సిబ్బంది యూనిఫామ్ లేకుండా ఉండటాన్ని గుర్తించి వారికి నోటీసులు ఇవ్వాలని ఎంపిడిఒ ఎవి రంగనాయకులను ఆదేశించారు. డంపింగ్ యార్డులో వర్మీ కంపోస్ట్ ఎందుకు తయారు చేయడం లేదని పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లును ప్రశ్నించారు. పంచాయతీలో ఇంటి పన్ను డిమాండ్‌పై ఆరా తీశారు. వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్ బదిలీపై వెళ్లడంతో ఆ స్థానాలు ఖాళీగా ఉన్నాయని, సేవలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. డిజిటల్ అసిస్టెంట్ పనులను ఇంజినీరింగ్ అసిస్టెంట్ అందించాలని, వెల్ఫేర్ అసిస్టెంట్ సేవలను మహిళా సంరక్షణ కార్యదర్శి అందించాలని కలెక్టర్ సూచించారు. నూతన గ్రామ సచివాలయ భవనంలో విధులు నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ అచ్యుత వెంకట సుధాకర్, మండల సర్వేయర్ టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భూ రీ సర్వే పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

అబద్ధాల్లో జగన్‌కు డాక్టరేట్ ఇవ్వాలి : పుల్లారావు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ముఖ్యమంత్రి జగన్ అలవోకగా అబద్ధాలు చెబుతున్నారని, ఈ విషయంలో ఆయనకు డాక్టరేట్ ఇవ్వాలని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ఎద్దేవ చేశారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా పట్టణంలోని టిడిపి కార్యాలయంలో చేపట్టిన దీక్షలో ఆయన మంగళవారం మాట్లాడుతూ తాను లండన్‌లో ఉన్నప్పుడు చంద్రబాబుని అరెస్టు చేశారని, ఆ విషయాలేమీ తనకు తెలియదు అనే రీతిలో సిఎం జగన్ చెబుతున్నారని, సిఎంకు, గవర్నర్‌కు తెలియకుండా ప్రతిపక్ష నేతను అరెస్టు చేసిన సందర్భాలు ఎప్పుడైనా ఉన్నాయా? అని ప్రశ్నించారు.

జలదీక్ష చేస్తున్న తెలుగు యువత నాయకులు

కళ్లకు గంతలతో జలదీక్ష

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

జగన్ పాలన పోయి చంద్రబాబు పాలన రావాలని, చంద్రబాబుకు న్యాయం జరగాలని కోరుతూ తెలుగు యువత నాయకులు మంగళవారం కళ్లకు గంతలతో జలదీక్ష చేశారు. సత్తెనపల్లి-గుంటూరు బ్రాంచ్ కెనాల్ పవర్‌ప్లాంట్ వద్ద చేపట్టిన దీక్షలో వి.అజయ్‌కుమార్, సిహెచ్.రాఘవ యాదవ్, ఎన్.కార్తీక్, జె.శ్రీనివాసరావు, పి.సుధీర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రరావు

చట్ట ప్రకారమే మార్పులు

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులుంటే చట్ట ప్రకారమే జరుగుతాయని పెదకూరపాడు నియోజకవర్గ ఓట్ల నమోదు అధికారి రామచంద్రరావు అన్నారు. మంగళవారం నియోజకవర్గ స్థాయిలో రాజకీయ పార్టీల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు నిబంధన ప్రకారమే చేస్తామని, పార్టీలు సహకరించాలని కోరారు.

ఆపరేషన్ థియేటర్‌లో పరికరాల కోసం ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు నిధులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్‌కు అవసరమైన పరికరాలు సమకూర్చడానికి రూ.5 లక్షలను అందించేందుకు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు హామీనిచ్చారని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఎంపీని మంగళవారం కలిసిన ఆయన ఆస్పత్రిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. ఆపరేషన్ థియేటర్ ఆధునికరణ పనుల్లో భాగంగా పరికరాలు అవసరమని నివేదించారు. దీనిపై ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ సత్తెనపల్లి ఏరియా హాస్పిటల్ ఎంతో అభివృద్ధి చెందుతుందని, ముఖ్యంగా గర్భిణులకు అవసరమైన ముఖ్యమైన సేవలు అందుతున్నాయని చెప్పారు. ఒకప్పుడు కేవలం ఒక గైనకాలజిస్ట్ ఉండటంవల్ల నిరంతరం సేవలు అందడంలో ఇబ్బంది ఉండేదని, ఇప్పుడు ముగ్గురు గైనకాలజిస్టు ఉండటంవల్ల నెలకు 150 నుంచి 200 వరకు ప్రసవాలు చేస్తున్నారని చెప్పారు. ఆస్పత్రి అభివృద్ధికి రామకృష్ణ ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు.

ఎంపీని సత్కరిస్తున్న కొత్త రామకృష్ణ

పలు గ్రామాల్లో ఆరోగ్య సురక్ష శిబిరాలు

రొంపిచర్ల మండలం మునమాకలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - రొంపిచర్ల

మండలంలో మునమాకలో శిబిరాన్ని సర్పంచ్ షేక్ ఆసిఫూన్, ఎంపిటిసి జి.నాగమణి ప్రారంభించారు. పల్నాడు జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.గీతాంజలి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగపద్మజ, తహశీల్దార్ జి.అంకారావు పర్యవేక్షించారు. 364 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వైద్య సేవలు పొందిన వారిలో 169 మంది పురుషులకు, 195 మంది స్త్రీలు, 52 మందికి పిల్లలు ఉన్నారు. 16 మంది గర్భిణులు, నలుగురు చిన్నారులు ఎంత బరువు ఉన్నారో పరిక్షించారు. 337 మందికి డయాగ్నోస్టిక్, 136 మందికి హిమోగ్లోబిన్, 138 మందికి ఆర్ బియస్, నలుగురికి మలేరియా, నలుగురికి డెంగీ, 50 మందికి యురిన్, 32 మందికి ఇసిజి పరీక్షలు నిర్వహించామని, 93 మందికి కంటిపరీక్షలు చేశామని వైద్యులు వివరించారు. డాక్టర్ కిషోర్, వేణు, వైద్యాధికారులు డాక్టర్ జగన్ నరసింహారెడ్డి, డాక్టర్ రేవతి వైద్యసేవలు అందించారు. ఉపసర్పంచ్ జాన్ సైదా, వైసిపి నాయకులు జి.వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని వంకాయలపాడు సచివాలయం పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఎంపిపి పి.ఝాన్సీ, సర్పంచ్ వి.నరసింహరాజు ప్రారంభించారు. శిబిరంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను, వైద్యసేవలు అందిస్తున్న తీరును పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి పరిశీలించారు. ఎంపిడిఒ వై.హనుమారెడ్డి, ఎంపిటిసిలు ఎన్.బుల్లియ, షేక్ ఖాదర్ బాషా, జిల్లా అంధత్వ నివారణ శాఖాధికారి భువనేశ్వరి, పంచాయితీ కార్యదర్శి సాంబశివరావు, సిహెచ్ఒ పున్నారావు, ఎసిడిపిఒ నిర్మల, పాఠశాల కమిటీ చైర్మన్ ఖాదర్ మస్తాన్ పాల్గొన్నారు.

యడ్లపాడు మండలం వంకాయలపాడులో శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి ఝాన్సీ

మాచర్ల మండలం లచ్చంబావిలో కార్డులు అందిస్తున్న ఎంపిపి, వైద్యులు, అధికారులు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలంలోని లచ్చంబావి గ్రామంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యసేవలు అందించడంతోపాటు పౌష్టికాహారంపై ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఎంపిపి బి.శ్రీనివాసరావు, ఎంపిడిఒ సరోజినిదేవి, ఇఒపిఆర్‌డి కోటేశ్వరరావు, ఆర్ఐ ఫణికుమార్, డాక్టర్ వెస్లీ, డాక్టర్ శివాలిలా, సర్పంచ్ వెంకటేశ్వర్లు, రేగులవారం సర్పంచ్ మాధ్యా నాయక్, కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
బుధవారం 11 అక్టోబర్ 2023

ఆరోగ్య సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో అధునాతమైన వైద్య సేవలు అందుతున్నాయని, నగర ప్రజలు క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. మంగళవారం గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని శారదా కాలని వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ మేయర్లు వనమా బాలవజ్రబాబు, షేక్ సజిలా, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ ఈ క్యాంపుల్లో ఖరీదైన కంటి పరీక్షలు, ఈసిజి, థైరాయిడ్ పరీక్షలు పూర్తి ఉచితంగా చేసి మందులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు వైద్యం సంపూర్ణంగా అందాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష అమలు చేస్తుందన్నారు. నగరంలోని 29 వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో క్యాంప్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. క్యాంప్‌ల్లో జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్, గైనకాలజిస్ట్ తో పాటుగా ఇద్దరు ఎంబిబిఎస్ వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. వైద్య పరీక్షలు చేయించుకొని, అవసరమైతే అందుబాటులోని హాస్పిటల్ ల్లో చేర్చి చికిత్స అందిస్తారని, ఆరోగ్య శ్రీ ద్వారా కూడా ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తారని తెలిపారు. వజ్రబాబు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష అనారోగ్యం ఉన్న ప్రతి ఒక్కరికి వరం వంటిదన్నారు. సజిలా మాట్లాడుతూ ప్రజల వద్దకు వైద్య సేవలను తెచ్చిన గొప్ప సిఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సిహెచ్. శ్రీనివాస్, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్, కార్పొరేటర్ ధూపాటి వంశీ, నాయకులు నూరి ఫాతిమా, ఈ.ఈ. కోటేశ్వరరావు, ఎస్.ఎస్. ఆయుబ్ ఖాన్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

గుంటూరులో వైద్య సేవలను పరిశీలిస్తున్న కమిషనర్, డిప్యూటీ మేయర్లు

తెనాలిలో కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

ప్రజాశక్తి-తెనాలిరూరల్ :జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు మేలు చేస్తుందని తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో జనరల్ ఓపి 176, సర్జరీ ఓపి 98, ఫిజీషియన్ ఓపి 82 ఆప్తమలజి ఒపి లు181 పరీక్షించడం జరిగినట్లు వైద్యసిబ్బంది తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మేడికొండ జశ్వంత్ రావు ,మున్సిపల్ వైద్యాధికారి డాక్టర్ కారుమూరు హెలెన్ నిర్మల, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ ఈ. అన్నపూర్ణ, సిడిపిఓ ఎం.సునీత వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కఠారి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు కుర్రా సుజాత, కొర్రా యశోదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -కాకుమాను : ప్రభుత్వం అందరికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ. టీ.ప్రేమ కుమారి నితెలిపారు. రేటూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు మండల జెడ్పిటిసి గుల్జర్ బేగం కార్పొరేషన్ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సందర్శించిన గుల్జార్ బేగం పలువురు రోగులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీనివాసరావు, ఎంపీటీసీ నెప్పలి సౌజన్య, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ. టీ.ప్రేమ కుమారి,తాహశీల్ధార్ ప్రసాదరావు, ఎంపీడీవో రామకష్ణ, చక్రవర్తి , ఎన్.సుబ్బారావు ,సుబాని, హెల్త్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మగ్గాల షెడ్డును పరిశీలించిన జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలో గల రాజీవ్ గృహకల్పలో ఉన్న మగ్గాల షెడ్లను మంగళవారం జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి పరిశీలించారు. ఒక జిల్లా ఒక ఉత్పత్తి ప్రొడక్టు కార్యక్రమంలో భాగంగా మంగళగిరి శారీస్, ఫ్యాబ్రిక్స్ నామినేట్ చేయబడినందున ట్రావెల్స్ అడ్వైజరీ ఇన్వెస్ట్ ఇండియాలో భాగంగా మంగళగిరి మగ్గాల షెడ్లను టీం సభ్యులు ఆరాధన శర్మ పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు చేనేత కార్మికులతో మాట్లాడారు. ఆదాయం ఎంత వస్తుందని అడిగారు. 1400 మందికి ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున రుణం కూడా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎడి ఎం విద్యా, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, చేనేత అధికారులు వనజ, తాసిల్దార్ జెవి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం ప్రారంభిస్తున్న మేయర్ తదితరులు

ఘనంగా సినీ నటులు ఆలీ పుట్టినరోజు

ప్రజాశక్తి-గుంటూరు

అంచలంచలుగా సినీ రంగంలో అలీ ఎదిగిన తీరు నేటి యువతకు ఆదర్శనీయమని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. మంగళవారం తెలుగు చలన చిత్ర నటులు, రాష్ట్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారులు అలీ పుట్టిన రోజు సందర్భంగా పట్టాభిపురంలోని అనురాగ్ ఓల్డ్ ఏజ్ హోంలో అలీ ఫోర్సు సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అలీ చిన్న వయస్సునుండే సినీ రంగంలో అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఎదిగారన్నారు. బాలనటుడిగా, కమెడియన్, హీరో వంటి ఎపాత్రలోనైనా ఇమిడిపోయే నటనాకౌసల్యంతో తెలుగువారి అభిమానటుడిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు జియల్‌వి ఆంజనేయులు, సాదు రాజేష్, గేదెల రమేష్, బోగిసం ప్రసాద్, కంతేటి శ్యాంశేఖర్, అలీ ఫోర్సు సభ్యులు మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీల్లో పాల్గొన్న బాలలు

మానసిక ఉల్లాసానికి ఆటల పోటీలు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఆటలు ఆడటం ద్వారా యువతీ యువకుల్లో మానసిక ఉల్లాసం పరిడిల్లుతుందని నవజీవన్ బాలభవన్ ప్రోగామ్ మేనేజర్ జి.శేఖర్‌బాబు తెలిపారు. మంగళవారం అమరావతి కరకట్టపై గల చిగురు బాలల కార్యాలయంలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం బాగుంటేనే ఆత్మవిశ్వాసం వెన్నంటి ఉంటుందని తెలిపారు. ఆటల ద్వారా ఒత్తిడిని కూడా జయించవచ్చని చెప్పారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. చిగురు బాలల ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జి జ్యోత్స్న, ఎస్‌కె నజ్మ పాల్గొన్నారు.

శాంతి ర్యాలీ నిర్వాహకులపై కేసు

ఎఫ్ఐఆర్‌లో జీ.వి, కొమ్మాలపాటి, దూళిపాళ్ల, శ్రావణ్ తదితరుల పేర్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా గుంటూరులో ఈనెల 7వ తేదీన టిడిపి,జనసేన, సిపిఐ నాయకులు నిర్వహించిన శాంతి ర్యాలీపై పోలీసులు కేసు నమోదు చేశారు. గత శనివారం చేపట్టిన శాంతి ర్యాలీలో పాల్గొన్న వారిపై ఎస్.ఐ.సుబ్బారాయుడు ఫిర్యాదు చేశారు. మొత్తం 87 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు అయింది. మాజీ ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, తెనాలి శ్రావణ్, ఆలపాటి రాజేంద్రప్రసాద్, ధూళిపాళ్ల నరేంద్ర, కొమ్మాలపాటి శ్రీధర్ పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించారని సుబ్బారాయుడు ఫిర్యాదు చేశారు. ర్యాలీ నిర్వహించి ప్రజా జీవనానికి ఆటంకం కలిగించారని కేసు ఐపీసీ సెక్షన్ 188, 341, 143, 147 రెడ్ విత్ 149 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

ఆంగ్లంతో విశ్వవ్యాప్తంగా అవకాశాలు

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆంగ్ల భాషలో పట్టు సాధిస్తే అది విశ్వవ్యాప్తంగా ఉన్న ఉద్యోగ, ఉపాధి కల్పించే అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు యూనివర్సిటీ ఆఫ్ కేరళ ఇంగ్లీష్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ ఆచార్య శ్యామల శశిధరన్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని బాల మోహన్ దాస్ సెమినార్ హాల్లో మంగళవారం నేటి ఆధునిక ఆంగ్లం ప్రపంచ ఔచిత్యం పై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వీసీ ప్రొఫెసర్ పి. రాజశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కీలక ఉపన్యాసకులుగా పాల్గొన్న ఆచార్య శ్యామల శశిధరన్ మాట్లాడుతూ సాధారణ ప్రజలతో పాటు, పేద కుటుంబాలలో కూడా ఆంగ్ల భాష పై ఆసక్తి పెరుగుతుందని వివరించారు. ట్రేడ్ అండ్ కామర్స్ , సోషల్ మీడియా ఇలా నేడు ప్రతి ఒక్కరూ ఉపయోగించే భాష గా ఆంగ్లభాష ఎదిగింది అన్నారు. జీవితంలో ఎదగాలనుకునేవారు ఆంగ్ల భాష పై ప్రావీణ్యం పొందాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు సందేహాలను ఆమె తన సమాధానాలతో నివత్తి చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వీసీ ప్రొఫెసర్ పి. రాజశేఖర్ మాట్లాడుతూ తాను అంగ్ల భాషతోనే ఇంతటి స్థాయికి ఎదిగానని, నా జీవితంలో నేను తీసుకున్న మొట్టమొదటి సహాసోపేతమైన నిర్ణయం ఆంగ్ల బాష నేర్చుకోవడమే అని అన్నారు .

ట్రాన్స్‌ఫార్మర్ మార్పుతో విద్యుత్ కోతలు

ప్రజాశక్తి - దుగ్గిరాల :రాబోయే వేసవికాలంలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఎక్కువ సామర్థ్యం గల ట్రాన్సార్మర్ను ఏర్పాటు చేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఎఇఇ ఎస్ సత్యనారాయణ తెలిపారు. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సోమవారం ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చే ప్రయత్నం చేయగా ఇటీవల కురిసిన వర్షాలకు వాహనాలు బురదలో కూరుకుపోవడంతో తిరిగి మంగళవారం పనులు ప్రారంభించారు . ఇప్పటివరకు 3.15 ఎం వి ఏ కెపాసిటీ కలిగిన ట్రాన్సార్మర్ ఉండగా ఐదు ఎమ్.వి.ఏ సామర్థ్యం కలిగిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే వేసవి కాలంలో ఈ సబ్ స్టేషన్ పరిధిలోని దుగ్గిరాల మోరంపూడి చింతలపూడి పెనుమూలి మంచికలపూడి కంఠం రాజు కొండూరు గ్రామాలకు ఓవర్లోడ్ సమస్య ఉండదు అన్నారు .దీనితో సోమవారం మంగళవారం దుగ్గిరాలలో పగటిపూట విద్యుత్ కోతలు విధించారు.

యార్డులో విక్రయాలు ప్రారంభం

ప్రజాశక్తి -దుగ్గిరాల

స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో మంగళవారం పసుపు అమ్మకాలు జరిగాయి. ఈనెల నాలుగో తేదీ బుధవారం అనంతరం అమ్మకాలు జరగలేదు. తిరిగి అమ్మకాలు ప్రారంభమవుటంతో వ్యాపారస్తులు హమాలీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో అకస్మాత్తుగా పసుపు ధరలు పెరిగాయి. అప్పుడు జోరుగా అమ్మకాలు జరిగాయి. అనంతరం దాదాపు రూ.2000 వరకు ధరలు తగ్గాయి. దీనిలో యార్డులో అమ్మకాలు మందకొడిగా జరిగాయి. తిరిగి మంగళవారం రూ. పదివేల మార్కు దాటడంతో అమ్మకాలు జరిగాయి. మంగళవారం క్వింటాలు పసుపు కొమ్ములు కనిష్ట ధర రూ.8400, గరిష్ట ధర రూ.10550, సగటు ధర రూ.9921 దుంపలు కనిష్ట ధర రూ.8400 గరిష్ట ధర రూ.10550 సగటు ధరలు 9571 పలికింది.

ఉండవల్లి పంపింగ్ స్కీమ్‌కు విద్యుత్ పునరుద్ధరించాలి : జనసేన

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లి లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్‌కు అధికారులు విద్యుత్‌ను పునరుద్ధరించాలని జనసేన మండల అధ్యక్షులు ఎస్. నాగేశ్వరరావు అధికారులను కోరారు. మంగళవారం ఆ పార్టీ కార్యకర్తలతో కలిసి ఉండవల్లిలోని లిఫ్టును పరిశీలించారు. విద్యుత్ పునరుద్ధరించకపోతే మోటార్లు ఆడక ఈ స్కీమ్ కింద ఉన్న 300 ఎకరాల్లో సాగు చేసే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం

ప్రజాశక్తి - తుళ్లూరు

ప్రజారంజకంగా పాలన సాగిస్తున్న వైసిపికి మరోసారి అధికారం కట్ట బెట్టాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా కోరారు. మండల కేంద్రమైన తుళ్లూరులో మంగళవారం జరిగిన ' వై ఎపి నీడ్స్ జగన్ ' కార్యక్రమంలో క్రిస్టినా మాట్లాడారు. 'సంక్షేమం – అభివృద్ధి' కి ప్రాధాన్యం ఇచ్చే వైసిపిని తిరిగి ఆదరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు.మహిళలకు సమున్నత స్థానం కల్పించడంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కషి మెచ్చ దగినదని కొనియాడారు.కార్యక్రమంలో వైసిపి నియోజక వర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మ రెడ్డి, నెక్కల్లు సొసైటీ అధ్యక్షులు మున్నంగి కోటిరెడ్డి, కొప్పుల శేషగిరిరావు,శంగారపాటి సందీప్, బండి ప్రసాద్,బెజ్జం రాంబాబు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న అబ్దుల్ ఘని

ప్రభుత్వ హైస్కూల్‌ను సందర్శించిన సమగ్రశిక్ష రాష్ట్ర పరిశీలకులు

ప్రజాశక్తి-గుంటూరు

సమగ్ర శిక్ష రాష్ట్ర పరిశీలకులు షేక్.అబ్దుల్ ఘని మంగళవారం స్థానిక చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను ఉర్దూ డిఐ ఎస్.కె.యండి.ఖాసింతో కలిసి సందర్శించారు. విద్యార్థులో మాట్లాడి విద్యాసామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైలింగ్వల్ పాఠ్యపుస్తకాల వల్ల విద్యార్థులు సమగ్రంగా పాఠ్యాంశాలను నేర్చుకోవటానికి దోహదపడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాలలను తీర్చిదిద్దుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తుందన్నారు. నూరుశాతం హాజరు ఉండే విధంగా, అందరూ మధ్యాహ్న భోజనం తినే విధంగా చర్యలు తీసుకోవాలని అబ్దుల్ ఘని హెచ్‌ఎం బి.విజయలక్ష్మికి సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు జుబేదాబేగం తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ రీసెర్చ్ ఫెలోషిప్ పెంపుపై హర్షం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పరిశోధన చేస్తున్న పరిశోధకులకు యూని వర్సిటీ అందించే ఫెలోషిప్‌ను రూ.5000 నుంచి రూ.8 వేలకు పెంచడంపై పరిశోధకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం వీసి ప్రొఫెసర్ పి. రాజశేఖర్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పరిశోధనలకు ఆర్థికపరమైన ఇబ్బందులు లేకుండా తోడ్పాటు అందించేందుకు మా విన్నపాన్ని పరిగణలోకి తీసుకున్న వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్‌కు, రెక్టార్ ప్రొఫెసర్ పి .వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. కరుణ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పరిశోధకులు పిడతల అభిషేక్, చెన్నారావు, వై. రాజేష్, శాస్త్రి, సునీల్ తెలిపారు.

విసికి కృతజ్ఞతలు తెలుపుతున్న పరిశోధక విద్యార్థులు

వర్సిటీలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున నాగార్జున విశ్వవిద్యాలయం లోని స్టూడెంట్ కౌన్సిలింగ్ సెంటర్ మరియు విద్యా విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం మంగళవారం నిర్వహించినట్లు విభాగాధిపతి డాక్టర్ పి. బ్రహ్మాజీరావు తెలిపారు. మన మనసు- మన హక్కులు అనే నినాదంతో ఉన్న పోస్టర్‌ను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. రాజశేఖర్ ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థుల్లో, ఉద్యోగుల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో డాక్టర్ వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. సిద్దయ్యతో కలిసి విద్యార్థులు ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన కల్పించే కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సైకాలజిస్టు డాక్టర్ డి సరోజ డాక్టర్ యుగంధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

చలపతి ఫార్మసీ కాలేజీకి మంత్రి బొత్స అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్ఐఆర్ఎఫ్ ఆలిండియా 89వ ర్యాంకు సాధించినందుకు లాంలోని చలపతి ఫార్మసీ కాలేజి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావును ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ అభినందించారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి క్వాలిటీ ఎస్యూరెన్స్ సెల్ మంగళవారం విజయవాడలో నిర్వహించిన 'రసస్వద-2023' కార్యక్రమంలో మంత్రి బొత్స సత్యనారాయణ నాదెండ్ల రామారావుకు జ్ఞాపిక అందచేసి, ప్రశంసించారు. మంత్రితోపాటు కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి ప్రిన్సిపాల్ సెక్రెటరీ జె.శ్యామలరావు, చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి, ఐఐటి శ్రీసిటీ చైర్మన్ యం.బాలసుబ్రమణియన్, ప్రొఫెసర్ కె.రామమోహన్‌రావు పాల్గొని రామారావుకు జ్ఞాపిక అందచేశారు. అధునాతన విద్యా విధానం, అధ్యాపకుల పరిశోధనలు, మౌలిక వసతులు, ప్రాంగణ ఎంపికలు, విద్యార్థులకు అందించే సౌకర్యాలు, గ్రంధాలయం, ఆటలు, మొదలైన విభాగాలపై దృష్టి సారించి ప్రతి సంవత్సరం నాణ్యతను పెంచేందుకు కృషి చేయటం వల్లనే ఎన్ఐఆర్ఎఫ్ 89వ ర్యాంకు సాధిచామని రామారావు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రామారావును చలపతి విద్యాసంస్థల చైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించారు.

సుమేధ హైస్కూల్లో బాలోత్సవం ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధ హైస్కూల్లో బాలోత్సవ్-6 మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 29వ కార్పొరేటర్ పడాల సుబ్బారెడ్డి, నేషనల్ గ్రీన్‌కోర్ కోఆర్డినేటర్ తిరుపతిరెడ్డి బెలూన్లు ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నందుకు స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డిని అభినందించారు. పడాల సుబ్బారెడ్డి మాట్లాడుతూ బాలల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. స్కూల్ డైరెక్టర్ మాట్లాడుతూ నెలరోజులపాటు నిర్వహించే ఈ బాలోత్సవంలో లిటరరీ, కల్చరల్, స్పోర్ట్స్, గేమ్స్ విభాగాల్లో 32 ఈవెంట్స్ నిర్వహించి, 2500 ప్రైజులు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాలోత్సవంను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సుబ్బారెడ్డి తదితరులు

12 నుండి అండర్-19 పురుషుల క్రికెట్ టోర్నీ

స్టేడియంలో ముమ్మరంగా ప్రాక్టీస్ చేస్తున్న జట్లు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఈ నెల 12 నుంచి 20వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు మంగళగిరి, మూలపాడు లోని క్రికెట్ స్టేడియంలలో బీసీసీఐ అండర్ 19 పురుషుల అంతర్ రాష్ట్ర క్రికెట్ టోర్నీ నిర్వహించేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగానే మంగళవారం ఢిల్లీ, మహారాష్ట్ర జట్లు మంగళగిరి స్టేడియంకు చేరుకున్నాయి. ఆయా రాష్ట్రాలకు చెందిన జట్ల కెప్టెన్లు ఆర్. వఘెలా, కిరణ్ కార్మెల్, చీఫ్ కోచ్‌లు జస్వంత్ రాయ్, అజయ్ చవాన్ పర్యవేక్షణలో మంగళగిరి స్టేడియంలో ప్రాక్టీస్ ముమ్మరంగా నిర్వహించారు. అదేవిధంగా హైదరాబాద్, ఉత్తరాఖండ్, మేఘాలయ, బెంగాల్ రాష్టాలకు చెందిన జట్లు మూలపాడులోని స్టేడియంలో ప్రాక్టీస్ చేశారు.

కృపమ్మ కుటుంబానికి రూ.10 లక్షలు చెక్కు అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి

ఈ నెల 6వ తేదీ తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్‌నగర్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా పని ఒత్తిడితో మృతిచెందిన రేపూడి కృపమ్మ కుటుంబ సభ్యులకు మంగళవారం రూ.10 లక్షల చెక్కు అందజేశారు. ఆశ వర్కర్స్ యూనియన్, సిఐటియు పోరాట ఫలితంగా ప్రభుత్వ అధికారులు కృపమ్మ కుటుంబానికి న్యాయం చేయడానికి ముందుకొచ్చారు. మంగళవారం తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, తహశీల్దార్ ఎం.నాగిరెడ్డి, ఎంటిఎంసి కమిషనర్ యు.శారదాదేవి, ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి, సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఆశ వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు కె.లక్ష్మి, డి.వెంకటరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ఇ.డేవిడ్‌రాజు పలువురు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వం అంగీకరించిన మేరకు రెండు సెంట్ల ఇంటిస్థలం, ఇంటి నిర్మాణం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇంకా పొందాల్సి ఉంది.

చెక్కు అందజేస్తున్న కలెక్టర్ వేణుగోపాలరెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు

రీ సర్వేను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి : జెసి

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకమును నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసి, రైతులకు భూహక్కు పత్రాలను ఎటు వంటి తప్పులు లేకుండా అందజేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి సబ్ రిజిస్ట్రార్లను అదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని డిఆర్‌సి సమావేశ మందిరంలో రీ సర్వేపై జిల్లాలో సబ్ రిజిస్ట్రార్లకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడి రీసర్వే విధివిధానాలపై అవగాహన కల్పించారు. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ వారు సమన్వయంతో పనిచేసి ఎటువంటి సమస్యలు ఉన్నా పరిష్కరించుకొని ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రీసర్వేను సకాలంలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు రీసర్వే పూర్తి అయిన గ్రామాలకు సంబంధించి ల్యాండ్ పార్సెల్ నెంబర్ ఆధారిత రిజిస్ట్రేషన్స్ చేయుటకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర్‌రావు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, సబ్‌రిజిస్ట్రార్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి రాజకుమారి

రెవెన్యూ వసూళ్లకు కార్యాచరణ ప్రణాళిక : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలోని మార్కెట్‌లు, సైకిల్‌స్టాండ్లు, మరుగుదొడ్లు టెండర్ పొంది జిఎంసికి చెల్లించాల్సిన రెవెన్యూ బకాయి ఈ నెల 13 నాటికి పూర్తిగా చెల్లించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.మంగళవారం కమిషనర్ చాంబర్‌లో అదనపు కమిషనర్‌తో కలిసి డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులతో రెవెన్యూ విభాగ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థకు సంబందించిన మార్కెట్లు, సైకిల్ స్టాండ్లు, టాయ్ లెట్స్‌లను టెండర్ లో దక్కించుకొన్న కాంట్రాక్టర్లు నిర్దేశిత రుసుం జిఎంసికి చెల్లించలేదని, అటువంటి వారు ఈ నెల 13 నాటికి చెల్లించాలని, లేదంటే చర్యలుంటాయని స్పష్టం చేశారు. డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు ప్రత్యేకశ్రద్ధతో బకాయి వసూళ్ళ, యాక్షన్ ప్లాన్‌లో భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు. అలాగే రోజువారీ వసూళ్ళ పై నివేదిక ఇవ్వాలన్నారు. అండర్ అసెస్మెంట్లు, కొత్త అసెస్మెంట్లపై ఆర్ఐల వారీగా నివేదిక ఇవ్వాలని, మొదటి అర్ధ సంవత్సరం ముగిసినందున ఆస్తి పన్ను వసూళ్ల వేగవంతం చేయాలన్నారు. పన్ను వసూళ్లకు వార్డు సచివాలయం వారీగా బకాయిదార్ల, మొండి బకాయిదార్ల లిస్టులు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. నగరంలో వాటర్ మీటర్ల చార్జీల వసూళ్ల ఆశించిన స్థాయిలో లేవని అసహనం వ్యక్తం చేసి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వారిగా వసూళ్లకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ పెద్ది రోజా, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, సిహెచ్.శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు బాలాజీ బాష, సాంబశివరావు, రెహమాన్, సూపరింటెంట్లు వెంకట రామయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి చేకూరి

వికలాంగ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు

నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలోని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న వికలాంగ ఉద్యోగులకు విధుల నిర్వహణలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. మంగళవారం నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి సభ్యులు మేయర్‌ను ఆయన ఛాంబర్‌లో కలిసి సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న వికలాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వివరించి, సదరు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. కొన్ని సచివాలయాలు అపార్ట్ మెంట్లలో ఉండటం వల్ల వికలాంగ ఉద్యోగులు మెట్లు ఎక్కలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. కావున దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన మేయర్ నగరంలో వార్డు సచివాలయాల వారీగా మొదటి, రెండవ అంతస్తులలో ఉన్న సచివాలయాలను పరిశీలించి వికలాంగ ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా, గుంటూరు జిల్లా అధ్యక్షులు ధూపాటి రమణయ్య, మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మేయర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పెయిడ్ హాలిడేస్ తక్షణమే చెల్లించాలి

ప్రజాశక్తి-గుంటూరు : ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్లకు పెయిడ్ హాలిడేస్ బకాయిలు వెంటనే చెల్లించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నాగరాజు డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక పాతగుంటూరు సిఐటియు జిల్లా కార్యాలయంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జి.పవన్ అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు గత ఐదు సంవత్సరాలుగా పండుగ, జాతీయ సెలవు దినాలలో ఇవ్వాల్సిన పెయిడ్ హాలిడేస్ పెండింగ్లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని అన్నారు.అనేక దఫాలుగా పెయిడ్ హాలిడేస్ కోసం కార్మికులు రకరకాల రూపాల్లో వినతులు, ఆందోళనలు చేసినా పట్టించుకోకపోవటం అన్యాయమన్నారు. విద్యుత్ సంస్థ యాజమాన్యం స్పందించి పెయిడ్ హాలిడేస్ చెల్లించని ఎడల ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, కోశాధికారి కె.పవన్ మాట్లాడారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు